# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 30 మే, 2025 | పేజీలు : 08


## ఆ దెయ్యాల పేర్లు కవితే చెప్పాలి




## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వయించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో డిసిపి రాజమమేంద్రనాయక్, ఎసిపి పండరి చేతన్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జూన్ 2న జరిగే తెలంగాన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో, సంయుక్తంగా పనిచేయాలని, కలెక్టరేట్ పరిసర పాంత్రాల్లో పారిశుధ్య నిర్వాహణకు చర్యలు తీసుకోవాలన్రా ను. పిచ్చి మొక్కలు తొలగించాలని, వివిధ శాఖల తరపున స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రముఖులు, పుర ప్రముఖులు, అతిధులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రికలు అందజేయాలని, ప్రోటోకాల్ సమస్య రాకుండా చూడాలని, మీడియాతో పాటు ఇతరులకు సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా అభివృద్ధిపై సందేశం కాఫీలను సిపిఒ, డిపిఆర్ఒ సంయుక్తంగా తయారు చేయాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలని, జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, పొరపాట్లకు ఆస్కారం లేకుం డా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లు ముందస్తు జాగ్రత్తలతో నిర్వయించాలన్నా రు. అగ్నిమాపక ఇంజలను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరు తరువాయి 2లో



## సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి భూమి హక్కుల రికార్డు చట్టం 2025ను అమల్లోకి తెచ్చిందని ఈ చట్టంలో సర్వేయర్ల పాత్ర చాలా కీలకమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ దగ్గర ఉన్న ఆర్ట్స్ కళాశాలలో లైసెన్సు సర్వేయర్ ల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు సర్వేయర్ శిక్షణలో భాగంగా, వీరందరికీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50 రోజుల పాటు అందిస్తారని, ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు.భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి, హద్దులను నక్షాలో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు చేసే విదంగా రానున్న రోజులో చర్యలు తీసుకోబడుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు. సర్వేయర్ లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూముల సర్వే ఏడీ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి



### జీఎం రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**సంస్థ నిర్దేశించిన ప్రకారం లక్ష్యాలను సాధించేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డి కోరారు. శనివారం రోజున జీఎం ఆఫీసు కాన్ఫరెన్స్‌హాల్ లో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత సంబంధించి అన్ని గనుల మేనేజర్స్, షిఫ్ట్ ఇంచార్జి లతో ఏరియా జనరల్ మేనేజర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సంస్థ నిర్దేశించిన ప్రకారం లక్ష్యాలను సాధించేందుకు అందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఎస్‌డిఎల్ యంత్రముల పనిగంటలు పెంచాలని ఆయన సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన అధికారులకు, ఉద్యోగులకు తెలియజేశారు. నూతనంగా విధుల్లోకి చేరిన ఎంజిటి లు సీనియర్ అధికారులను చూసి వారు రక్షణతో కూడిన పని ప్రదేశాలను పరిశీలిస్తూ ఎలా చేయాలో నేర్చుకొని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని వృత్తిలో నైపుణ్యత సంపాదించుకోవాలని ఆయన కోరాడు. కార్మికులు తరువాయి 2లో

## ఎంఆర్‌ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

### ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి:** ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటియుసి యూనియన్ మద్దతు కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్రశేఖర్ విజయం సాదించడం తో ఏంఆర్‌ఎప్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు అన్నారు. గురువారం సదాశివపేటలోని ఏఐటియుసి కార్యాలయంలో ఏంఆర్‌ఎప్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాదించిన కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్రశేఖర్ యూనియన్ జనరల్ సెక్రటరీ మల్లేశం లను ఏఐటియుసి నేతలు సన్మానించారు. ఈసందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు , ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎంఆర్‌ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్మికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నరని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపించుకున్నారన్నారు. కార్మికుల అన్యాయం చేసి కార్మిక సంఘాలకు బుద్ది చెప్పారన్నారు. ఎంఆర్‌ఎప్ కార్మికుల సంఓఏమానికి కెపిఎస్, ఏఐటియుసి ,ఎంఆర్‌ఎప్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్ ,ఏఐటియుసి లు కలిసి పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రాజ్యం ,సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజుద్దీన్ ,షఫి, అహ్మద్ ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటియుసి యూనియన్ మద్దతు తెలిపిన కెపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్ విజయం సాధించడంతో ఏంఆర్‌ఎప్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు ,అన్నారు. గురువారం సందాశివపేటలోని తరువాయి 2లో

# ధాన్యం కొనుగోళ్లను నిర్వాహకులు సకాలంలో పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** అకాల వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ధాన్యం కొనుగోళ్లను నిర్వాహకులు సకాలంలో పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద నెలకొన్న ధాన్యం రవాణా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం రాశులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అధికారులు, నిర్వాహకులతో మాట్లాడి సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. ఈ తనిఖీలలో తహశిల్దార్ మౌసిన్, ఐకేపీ ఏపీఎం సారయ్య, ఇతర జిల్లా అధికారులు, రైతులు ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేశఖ వ్రాసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి అయ్యూబోద్దీన్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో చ్చిన హామీల ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలా లు, పెన్షన్ సౌకర్యంతో పాటు ప్రత్యేక సంక్షేమ బోర్డు, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు పాసులులాంటి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూలేఖ వ్రాసినట్లు తెలిపారు. జాడి గట్టయ్య, అక్రం,కలికోట దేవేందర్ పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ములుగు జిల్లా బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో భూక్య జంపన్న, వెంకటాపూర్ మండలాధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, కొత్తగూడ మండలాధ్యక్షులు కొమ్మనబోయిన వేణుయాదవ్, గోవిందరావుపేట మండలాధ్యక్షులు నరసింహనాయక్, మాజీ మండలాధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి, మేపా జిల్లా అధ్యక్షులు రాజేందర్ ముదిరాజ్, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, ఉద్యమకారులు సురేష్ నాయక్, సీనియర్ నాయకులు ఎండి అలీ మియా, రాజ్ కుమార్, పూర్ణ చందర్, భూక్య జంపన్న, ఎంపల్లి రాజు, గుండారపు రాజు, గంగపుత్ర నాగార్జున, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కోసం అడ్వాన్స్ తీసుకుంటే సమాచారం ఇవ్వండి

### గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్

**ప్రజాపక్షం/గూడూరు:** విత్తానాల ఎంపికలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరైనా విత్తనాల కోసం ముందస్తుగా నగదును ఇవ్వమని కోరితే వారిపై వెంటనే మాకు సమాచారం ఇవ్వలని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి మమమ్మద్ అబ్బుల్ మాలిక్ తెలిపారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఆయన రైతులకు విత్తానాలకు కోనుగోలు పై తగు సూచనలు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాల్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని విత్తనాలు లైసెన్స్ గల డీలర్ల వద్ద తప్ప వేరే వారి వద్ద కోనుగోలు చేయవద్దని సూచించారు. తెలియని డీలర్ల వద్ద విత్తనాలు తీసుకోకుండా కోనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని బిల్లుపై డీలర్ల మరియు రైతు సంతాకాలు ఉండాలని సూచించారు.అదేవిధంగా మీరు తీసుకున్న ఆబిల్లును సంటకాలం పూర్తయ్యేంతవరకు భద్రపరచాలని అవసరమైనప్పుడు ఇదే ఆదారంగా ఉపయోగపడుతుందని అన్నారు.స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్లో పేరు పోందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని అన్నారు.గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించి బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసి విత్తనాలు తీసుకోవద్దని వెంటనే వారిపై వ్యవసాయ అధికారులకు సయాచారం ఇవ్వలని అన్నారు. వీటి త్రీ పత్తీ విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని గడ్డి మందు తట్టుకోని రకాలు అంటూ మీటి త్రీ విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వలని అది భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ విక్రయమే కాకుండా కోనుగోరులు చేసిన రైతు కూడా చట్టపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వలని తెలిపారు

# వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:** కమ్యూనిస్టు కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉండాలని వారి కోసమే జీవించాలని, పాలకవర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలను, వారి తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిలదీస్తూ వర్గపోరాటాలను ఉదృతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యుల ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న సిపిఎం జిల్లా శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. గత ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆశ చూపెడుతూ లబ్దిదారులను గందర గోళానికి గురి చేస్తున్నాయన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకపోతే ప్రభుత్వ భూములు పేదల గుడిసెలు వేసి సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మిస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సాదుల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి మధుసూదన్, రాజన్న, రాజశేఖర్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రైతులను మోసం చేసే నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని బిసి రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి వంగ రవి యాదవ్ అన్నారు. న ర్సంపేట పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఉమారాణి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఏ ర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు పురుగు మం దులు విక్రయించ కుండా తగు చర్యలు చేపట్టాలన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో లైసెన్స్ లేని షాపులను ప్రభుత్వ అనుమతి లేని షాపులను తక్షణమే సీజ్ చేయాలన్నారు. సన్న, చిన్న కారు రైతాంగానికి మధ్య దళారుల నుండి నష్టం వాటిల్లకుండా కాపాడాలి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అనుమతి లేని ఫర్టిలైజర్ అండ్ ఫెర్టిసైడ్స్ షాపులని తనిఖీ చేసి తగు చర్యలు చేపట్టాలన్నారు. కొక్కు అశోక్, సిలువేరు రవీందర్, కీసరి మొగిలి, దనసరి అఖిల్, ఈసం సురేష్ పాల్గొన్నారు.

## ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఏఐటియుసి కార్యాలయంలో ఎంఆర్ఎఫ్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాదించిన కేపిఎస్ అద్యక్షుడు కొత్త గొల్ల చంద్రశేఖర్ యూనియన్ జనరల్ సెక్రటరీ మల్లేశంలను ఏఐటియుసి నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నీరుడి సాయిలు, ప్రధానకార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్మికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపిచుకున్నారన్నారు. కార్మికులకు అన్యాయం చేసే కార్మికల సంఘాలకు బుద్ధి చెప్పారన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్ ,ఏఐటియుసి, ఎంఆర్ఎఫ్ కార్మికుల సంఓఏమానిక కెపిఎస్ ఏఐటియుసి లు కలిసి పనిచేస్తారయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప , అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు తాజోద్దీన్, షఫి అహ్మద్ ఎంఆర్ఎప్ నాయకులు నారాయణ, ముజీబ్ రాచయ్య, స్వామి, అణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

స్థూ పం, స్టేజ్, పూలమొక్కలు వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ బందోబస్తు, గౌరవ వందనం, పోలీస్ బ్యాండ్ వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. మండల స్థాయిలో అన్ని కార్యాలయాలు, పోలీస్ కార్యాలయాలను విద్యుత్ దీపాలలో అలంకరించాలన్నారు. ఆర్‌డిఒ గోపిరాం, కలెక్టరేట్ ఎఒ మ న్సూర్, డిఇఒ భోజన్న, జిల్లా పౌరసపరాల శాఖ అధికారి సరస్వతి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఒ వసంత, డిపిఒ స్వరూప, శ్రీధర్‌రావు, వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

**పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వయించాలి**

పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు కట్టుదిట్టంగా నిర్వయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో డిసిపి రాజమహేంద్రనాయక్, ఎసిపి పండరి చేతన్ నితిన్‌తో కలిసి సమీక్ష నిర్వయించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచెలో గల బాలుర పాఠశాలల సెంటర్ ఏర్పాటు చేయగా 74 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. డిఇఒ భో జన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిసిడిఒగౌసియాభేగం పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరిగా కార్మికులకు ఇన్సెంటివ్ రావాలంటే నిర్దేశించిన టన్నుల బొగ్గు రవాణ జరిగేలా చూడాలని కార్మికులు 22 రోజులకు తగ్గకుండా హాజరు అయ్యేలా చూడాలని జియం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ఎస్ఓటుజిఎం ఎస్.కవింద్ర , కేటీకే ఓ సి త్రీ పిఓ బిక్షమయ్య, ఏజీఎం ఈడి జ్యోతి, కేటీకే వన్ గ్రూపు ఏజెంట్ వెంకటరమణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నాచినపల్లి సొసైటీ పాలకవర్గం



**ప్రజాపక్షం/దుగ్గొండి:** దుగ్గొండి మండలంలోని నాచినపల్లి సహకార సంఘం పాలకవర్గం గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గత మూడు నెలల కిందట ప్రభుత్వం పాలకవర్గాన్ని రద్దుచేయడంతో పాలకవర్గ సభ్యులు హైకోర్టును సంప్రదించారు. దీంతో హైకోర్టు నాచినపల్లి పాలకవర్గాన్ని తిరిగి కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా సహకార అధికారి మళ్లీ పాలకవర్గం కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గురువారం సొసైటీ చైర్మన్‌గా సుకినె రాజేశ్వర్‌రావుతోపాటు పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నల్ల శ్యాంసుందర్‌రెడ్డి, గోసంగి భాస్కర్, మేర్గు రాజు, తుమ్మలపల్లి సదానందం, లలితా బాయి, అజ్మీర సాంబయ్య, మోకిడె ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని సాగరం గ్రామంలో రూ.2 కోట్ల 29లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలో 33/11కేవీ సబ్‌స్టేషన్లు, డివిజనల్ ఆఫీస్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తిచేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా సబ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదని, రైతులకు, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్‌శాఖ ద్వారాలో ఓల్టేజ్ సమస్యలు ఉన్న చోట సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో 30లక్షలతో అంతర్గత సీసీ రోడ్లుమంజూరు చేస్తానన్నారు. గ్రామంలో 16 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే మూడేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీర్వాదాలు, ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, విద్యుత్ ఎస్ఈ, డీఈ, ఎంఆర్‌వో, ఎంపీడీవో, ఇతర విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నన్ను స్థాపించారు.. వదిలేశారు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని వెలిశాల (కిష్టయ్యపల్లి), నుండి రాఘవాపుర్ వయా పెద్దంపల్లి గ్రామలను కలుపుటకు రవాణా సౌకర్యాలను మెరుగుపరుచటానికి రోడ్డు సౌకర్యం నిమిత్తం నన్ను ఇక్కడ వేసి వదిలేశారు,అప్పటి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వేసిన శిలా ఫలకాన్ని నేను.అప్పుడు రోడ్డు కోసం 270 లక్షలతో శంఖుస్థాపన చేశారు. దాదాపు 5 సంవత్సరాల 6 నెలలు గడుస్తున్నా ఈ పనిలో పురోగతి లేదు.అప్పటి నుంచి ఇప్పటి వరకు వాన చినుకులు పడితే రోడ్డు మొత్తం బురదమయమే రోడ్డు వెంట వెళ్తే నరకయాతనే ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి వెంటనే వెలిశాల (కిష్టయ్యపల్లి), నుండి రాఘవాపూర్ వయా పెద్దంపల్లి రోడ్డును పూర్తి చేసి నన్ను చూసి నవ్వుతున్న వారికి తగినబుద్ధి చెప్పాలని కోరుకుంటున్నాను అని తనఆత్మకథతానేచెప్పుకుంటుందిఈశిలాఫలకం.

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/తొర్రూరు** : తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో టీపీటీఎఫ భవన్ వద్ద టీపీటీఎఫ్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించి టీపీటీఎఫ్ పతాకాన్ని పి.వినోద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీటీఎఫ్ ఉద్యమాలకు తల్లి లాంటిదని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ధనిక, పేద వర్గాలకు చెందిన పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ ప్రతినిధులు అన్నారు. కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, 2023 నుంచి రావాల్సిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఐదు డీఏలను మంజూరు చేయాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి కోసం ఖాళీలుగా ఉన్న ఎంఈఓ, జిల్లా ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తండ ప్రభాకర్, వీరన్న, సంపత్, బాలు, కృష్ణ, యాకన్న, శ్రీనివాస్, రమేశ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి


జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్వాహకులు వెంటనే మిల్లులకు తరించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, ఖిలాషాపూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం తేమశాతం, కొనుగోళ్ల వివరాలను గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను సరైన విధంగా కప్పాలని, తేమశాతం రాగానే ధాన్యం కాంటా పూర్తిచేసి వెంటనే బస్తాలను లారీలలో రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలించడంలో నిర్వాహకులు ఎటువంటి నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అలాగే కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీచేసి, ఓపీఎంఎస్‌లో ఎప్పటికపుడు వివరాలను సక్రమంగా నమోదుచేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఆయ మాట్లాడారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్‌వో సరస్వతి, ఏసీఎస్‌వో ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, తహశిల్దార్ మహ్మద్ మోసిన్, ఐకేపీ ఏపీఎం సారయ్య, రైతులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం జిల్లాలోని పల్లెదవాఖానా డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలు పని చేస్తున్న ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా, సమయపాలన పాటించి, విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమయభావము పాటించని సిబ్బంది పైన సీసీఎల్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఇండికేటర్ ను అప్‌డేట్ చేయాలని, మాతా శిశు సంరక్షణలో వ్యాధి నిరోధక టీకాలను అందరికీ అందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, జిల్లాలోని అన్ని పల్లెదావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి, డిఎండీవో కమలాకర్, హెచ్ఈఓ శ్రీనివాస్, సంపూర్ణ సంరక్షణ కేంద్ర సిబ్బంది , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి




**ప్రజాపక్షం/తరిగొప్పుల:** రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహశిల్దార్ రామారావు అన్నారు. గురువారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జూన్, జులై, ఆగష్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని రేషన్‌కార్డు లబ్ధిదారులకు జూన్ నెలలోనే అందిస్తుందని లబ్ధిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ డీలర్లు అందరు ప్రజాపంపిణి దుకాణాల్లో అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆర్ఐ ఆంధ్రయ్య, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్‌లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాలలో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు దాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి డిఆర్‌డిఒగా బాలకృష్ణ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపా లపల్లి ప్రతినిధి :** సిద్దిపేట లో అదనపు డిఆర్డిఓ గా పని చే స్తున్న బాలకృష్ణ భూపాలపల్లి నూ తన డిఆర్డిఓగా నియమితులయ్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జడ్పి డి ప్యూటీ సీఈఓగా బదిలీ అయ్యా రు. నూతన డిఆర్డిఓ గా నియమితులైన బాలకృష్ణ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాన్ని అందచేశారు.

## పార్టీ కోసం కష్టపడ్డవారికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టు ప్రభాకర్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యక్రమాలు చేసి పార్టీని ముందుకు నడిపిన నాయకులకే మండల అధ్యక్ష పదవి కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టు ప్రభాకర్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మండల, గ్రామ శాఖ అధ్యక్ష పదవులు పార్టీ తరుపున ప్రజల్లో ఉండి పోరాటాలు చేసిన వారికి ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో జడ్పిటిసి, ఎంపిటిసిలుగా పోటీ చేసి ఓడిపోయిన పార్టీ ఉనికి కోసం కష్టపడ్డవారిని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిన ప్రకాష్ గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా ప్రజలతో మమేకమై మంచి పేరు సాధించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున జడ్పిటిసి స్థానానికి పోటీ చేసి అప్పటి టిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఓడిపోయిన పార్టీని ముందుకు నడిపారని అన్నారు. యువత, యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండల శాఖను మరింత బలోపేతం చేసేందుకు ప్రకాష్ మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ మండల, గ్రామశాఖ అధ్యక్ష పదవుల కోసం స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతలు కట్టబెట్టాలని విజ్ఞప్తిచేసారు.

# ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తాం

ఎంసిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి నర్ల చంద్రశేఖర్




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తాం ఎంసిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ అన్నారు. వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ పోగుల ఆగయ్య నగర్‌లో ఈనెల 26వ తేదీన ప్రారంభమైన ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 27, 28 తేదీలలో 16 జిల్లాల నుండి 231మంది పాల్గొనగా అందులో మహిళ ప్రతినిధులు 29 మంది ప్రతినిధులతో ఘనంగా నిర్వహించారని, ముగింపు సందర్భంగా వరంగల్ నగరం వెంకట్రామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభల తీర్మానాలను తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని చంద్రశేఖర్ ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించిన బిజెపి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఫలితంగా కార్మిక ,కర్షక, విద్యార్థి, ఉద్యోగ మేధావులలో సైతం ప్రభుత్వంపై పెరిగిపోతున్న అసంతృప్తి నుండి ప్రజల దృష్టి మళ్లీంచేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించి ప్రజలలో దేశభక్తిని రెచ్చగొట్టడం, ఆపరేషన్ కగారు పేరుతో ఈ దేశ పౌరులను, సభ్యులను వేటాడి చంపి, కనీసం చంపబడ్డ వారి శవాలను వారి కుటుంబ సభ్యులకు కూడా ఇవ్వకుండా పోలీసులతో తగలబెట్టించడం లాంటి చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటేనే పౌరులు బెదిరిపోయే విధంగా చేస్తూ కేంద్ర పాలకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరములు పరిపాలించి ప్రజా అసంతృప్తిని కెసిఆర్ మూటగట్టుకుంటే ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అదే స్థాయిలో అసంతృప్తిని ఎదుర్కొంటున్నదన్నారు. ఈ ప్రభుత్వ పని విధానము ఇలాగే ఉంటే ఈ అసంతృప్తిని బిజెపి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నది అదే గనుక జరిగితే తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అవుతుందన్నారు. అలా జరగకూడదు అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలలో మాత్రమే ప్రజాపాలన అనకుండా ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ కార్యదర్శిగా ఎన్ చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాస రెడ్డి, మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్య, పానుగంటి నర్సయ్య, మాదం తిరుపతి, మాడిశెట్టి అరుణ్ కుమార్‌లు రాష్ట్ర కమిటీ సభ్యులుగా తాటికొండ రవి, సంద గణేష్, మాలోతు రాజేష్ నాయక్, పెద్ది సూరి, నాచారం శేఖర్ మరో ముగ్గురుని భవిష్యత్తులో కో ఆప్షన్ సభ్యులుగా చేసుకోవాలని, బాషికార్ల బాబు ని శాశ్వత ఆహ్వానితులుగా నిర్ణయిస్తూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించింది.

## కనీస వేతనం రూ. 26000 వేలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26000 వేలు చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 4కోడ్లు రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనం రూ. 26000 వేలు చెల్లించాలని, చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తూ కేంద్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రెగ్యులర్ ఉద్యోగులకు బేసిక్ వేతనాన్ని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ,హెల్త్ ఇన్సూరెన్స్ ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 09న జరిగే సమ్మెలో భాగంగా హైదరాబాద్ ఇందిర పార్క్ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కలకొండ శ్రీనివాస్‌కు సిఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా రూ .68వేల విలువ గల రెండు చెక్కులను వారి కుమారులు కలకొండ సతీష్, రమేష్‌లకు గురువారం అందించారు. యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, బుధరావుపేట మాజీ ఎంపిటిసి బిక్కి లింగమ్మ, మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్‌కె లాల్ సాహెబ్, ఎన్ఎస్‌యూఐ ఖానాపూర్ మండల ఉపాధ్యక్షుడు నరబోయిన మహేష్, సీనియర్ నాయకులు చాంద్ పాషా, ఖమ్మం జానీ మారగాని లింగయ్య, సోమ దామోదర్, చెడిపాక యాకయ్య, షరీఫ్, యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేపట్టాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌టియూ (న్యూ) తెలగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేషం,ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డిలు డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆధ్వర్యంలో జూన్ 1న నర్సంపేట లోని సిటిజన్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంకేఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు జరిగే సదస్సును ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్య భారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోదీ, షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలను తగలబెడుతున్నాయి. వారందరిని బేస్ క్యాంపులో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం ఆపరేషన్ కగారు పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసులను ఎన్‌కౌంటర్ల పేట హత్యగావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హత మారుస్తున్నాయి. ఈ క్రూరమైన హత్యాకాండను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాము. జూన్ 1న తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సదస్సును నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న, అరుణోదయ సాంస్కృతిక రథసారధి చైర్మన్ మలక్క, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, పజా కవి యోచన తదితర నాయకులు హాజరైప సంగిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోర్ర ఆనంద్, ఈర్ల పైడి, జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరన్న, కడారీ సురేష్, కొమ్ముక రవి, బానోత్ రాజు, బానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమంతప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి

సాయిబాబా మందిరం చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుని వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ అన్నారు. గురువారం ఆదిత్య బిర్లా ఫౌండేషన్ సహకారంతో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో సుమారు 160 మందిని వివిధ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస మాట్లాడుతూ నెలలో రెండుసార్లు క్రమం తప్పకుండా ఈ మొబైల్ వైద్య సేవలు మందిరంలో అందుబాటులో ఉంటాయని అవసరం మైన ఈ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అబ్బు ప్రసాద్ రెడ్డి, ఫౌండేషన్ సిహెచ్‌ఓ నవీన్, సిబ్బంది లక్ష్మి , సరిత, అచ్యుత్ తదితరు లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ మండలంలోని రాఘుంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకుడు భూక్య రెడ్యానాయక్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య బాధిత కుటుంబాన్ని గురువారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఐలయ్య, రాజేశ్వరరావు, గుండం రామకృష్ణ, గుగులోతు కిషన్, గుగులోతు రమేష్, భూక్య జితేందర్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/రాయపర్తి :** పాలకుర్తి నియోజక వర్గానికి 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు గురువారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతిత్ హమ్యా నాయక్ తో కలసి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి రెండు వందల కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి ఫలితంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేసినట్లు



తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో గ్రామీణ పేద గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యతమైన విద్య అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, నంగు నూరి అశోక్, భూక్య సమ్మయ్య, ఎసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎండీ ఆఫ్రోజ్,చిర్ర మల్లయ్య,కుంట రమేష్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,చెవ్వ కాశీనాదం,ఎస్ కె రఫీక్,గుగులోత్ యాకుబ్, నేతా వత్ కిషన్,చెడుపాక వెంకట్, పిరాని ప్రవీణ్,బండి రాజేంద్ర ప్రసాద్,ఉబ్బని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మీ–సేవ కేంద్రాలలో రుసుము అదనంగా తీసుకుంటే చర్యలు

ఇడిఎం శ్రీకాంత్




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

## 4నుంచి ఎల్లమ్మ జాతర మహోత్సవాలు..

ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో జూన్ 4వ తేదిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు జరుగుతాయని పిల్లుట్ల గౌడసంఘం నాయకులు తెలిపారు. జూన్ 4వ తేదిన గణపతి పుణ్యాహవచనము, యాగశాల ప్రవేశం, కంకణదార, జలాధివాసం, అగ్నిప్రతిష్ఠా, హోమాలు, 5వ తేదిన హోమాలు, ధాన్యాధివాసం, మూలమంత్రహోమం, పుష్పాదివాసం, ఫలాదివాసం, అన్నాధివాసం, శయ్యాదివాసం, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జూన్ 6వ తేదిన బీజన్యాసం, మంటపపూజలు, విగ్రహప్రతిష్ఠా, శాంతి హోమం, మహాపూర్ణాహుతి, జూన్ 7వ తేదిన కళ్యాణమహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలు విజయవంతం చేయాలని ఆలయ నిర్వహకులు కోరారు.

## బస్వాపూర్‌లో గ్రామదేవతల మహోత్సవం

ప్రజాపక్షం/వెల్దుర్తి:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. గురువారం నుండి ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జూన్ మూడవ తేదీ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. మొదటి రోజు గణపతి పూజ, పుణ్యా వచనం, మంటప ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, హోమం, దేవతామూర్తుల ఊరేగింపు, సాయంత్రం జిల్లా దివాసం, ప్రదోషకాల పూజ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం మండప ఆరాధన, దేవత మూల మంత్రం ఆహ్వానం, విగ్రహాలకు విశేష పూజలు అభిషేకం, ధాన్య, ఫల, పుష్ప ప్రదోషకాల పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపడతామని ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గ్రామాలలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/పాపన్నపేట:పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు పాపన్నపేట మండలంలోని గ్రామాలలో నూతన గ్రామ కమిటీలను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు గోవింద నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల నాయకుల సమక్షంలో మండలంలోని 40 గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను వారి వారి గ్రామాల కార్యకర్తల సమక్షంలో పాపన్నపేట గ్రామ అధ్యక్షుడిగా టప్ప రాములు, రామతీర్థం శంకరప్ప, కోడుపాక (పోచయ్య) (శంకర్ రావు) ఎల్లాపూర్ (అంజయ్య) బాచారం (బాలయ్య) తమ్మయ్యపల్లి (ప్రసాద్) యూసుపేట్ (బాబు) నార్సింగి (నారాయణ) డాక్యతాండ (రాజు) ల తో పాటు వివిధ గ్రామాలలో నూతన అధ్యక్షులను ఎన్నుకున్నామన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్



ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నువ్వుల శైలజ గ్రామంలోని గ్రామ సమైక్య వివో గా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఐకెపి సెంటర్ లో ఈ నెల 15వ తేదిన అదే గ్రామానికి చెందిన కమ్మరి వంశీ కమ్మరి వివేక చారి ఐకెపి సెంటర్ వద్దకు వెళ్లి మా వడ్లు తూకం వేయాలని వీరిని డిమాండ్ చేశారు. మీ సీరియల్ రాలేదని చెప్పడంతో మీ సీరియల్ వచ్చిన తర్వాత కాంటా పెడతామని చెప్పడంతో శైలజ శైలజ భర్త మహేష్ మీద దాడి చేసి వారిని కులం పేరుతో దూషించారు. వాడరాన్ని పదజాలాలతో వారిని తిట్టడం జరిగింది. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో వరిపై ఫిర్యాదు చేయడం జరిగింది. మే 19 తారీకున తూప్రాన్ డిఎస్పి ఎంక్వైరీ చేయడం జరిగినది. వీరిపై పోలీస్ స్టేషన్ లోఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు వారిని అరెస్టు చేయడం లేదు కావున దళిత సంఘాల నాయకులు మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు సంజీవ మాల మహానాడు సమయుక్త కార్యదర్శి ఊరట్ల శివ వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీరికి పోలీస్ స్టేషన్ లో బెల్ ఇవ్వకుండా జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల మానాడు, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్ కుమార్, మాల మహానాడు సంయుక్త కార్యదర్శి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్నె బిక్షపతి, బంజారా బేరి నాయకులు కాట్రోత్, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ, ఆధునిక పద్ధతి సాగుతో అధిక ప్రయోజనం

### గజ్వేల్‌ఎడిఎ బాబు నాయక్

ప్రజాపక్షం/గజ్వేల్:శాస్త్రీయ, ఆధునిక పద్ధతి సాగుతో రైతులకు అధిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ పేర్కొన్నారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిఏఆర్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలోని అహ్మదీపూర్, శేరిపల్లి, దాతర్‌పల్లి గ్రామాలలో పర్యటించి రైతులకు నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షలతో కలిగే లాభాలు తదితర అంశాలపై చైతన్యం చేశారు. అలాగే వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించగా, సమగ్ర పోషక యాజమాన్య, సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలిపారు. అంతేగాకుండా ప్రకృతి, మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించగా, రైతులకు ఎఫ్ పీఓ స్థాపనతో కలిగే లాభాలు, ఎం కిసాన్ యాప్ తో వాతావరణ సూచనలను పొందవచ్చని, వరి, ప్రత్తి మొక్కజొన్న సాగులో వినియోగించే యంత్రాలు, డ్రోన్ల ఉపయోగంతో కలిగే లాభాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు తదితర అంశాలపై చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయ పరిశోధన ఫలాలను అన్నదాతకు చేరువచేయడంతో పాటు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని కేంద్ర వ్యవసాయ మిషన్ ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. అయితే సైన్స్ ఆధారిత, వాతావరణ స్థితిస్థాపకత, రైతు కేంద్రీకృత వ్యవసాయంతో దేశాన్ని పంటల దిగుబడిలో అగ్రగామిగా నిలపవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, సిఆర్‌ఐడిఏ, ఎన్ఏఏఆర్ఎం శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఆయా గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# రైతులను మోసగిస్తే పిడి యాక్టు వర్తింప చేస్తాం




ప్రజాపక్షం/గజ్వేల్:ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులను మోసగిస్తే పిడి యాక్ట్ వర్తింప జేసి కేసులు నమోదు చేస్తామని వర్గల్ మండల వ్యవసాయ అధికారి శేషశయన, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలో వివిధ ఫర్టిలైజర్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. అలాగే లైసెన్స్ కల్గిన కంపనీల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని, ధరల పట్టిక రైతులకు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన వెంటనే రైతు సంతకంతో కూడిన రశీదు తప్పని సరిగా ఇవ్వాలని స్పష్టం చేశారు. నకిలీ మరియు కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే ఎంత మాత్రం సహించేది లేదని, అలాగే అధిక ధరలకు విక్రయించినా, డిమాండ్ ఉన్న ఎరువులు, విత్తనాలు, పురుగుల, మందులను బ్లాక్ మార్కెట్ కు తరలించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్టాకు రిజిష్టరు తప్పని సరిగా మెయింటైన్ చేయాలని, స్టాకు రిజిష్టర్లో రోజువారి అమ్మకం, నిల్వలను నమోదు చేయాలని తెలిపారు. రైతుల అవసరాలను ఆసరా చేసుకొని ఎలాంటి అనుమతి లేని వ్యక్తులు పత్తి తదితర విత్తనాలు విక్రయించినా సహించేది లేదని హెచ్చరిస్తూ నిరంతరం పోలీసులు, వ్యవసాయ అధికారుల నిఘా కొనసాగుతుందని వివరించారు.ప్రొబేషనరీఎస్సైకీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం మొలకెత్తుతున్నా కొనుగోలు చేయరా?



ప్రజాపక్షం/రేగోడ్:మండల లో వరి ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం చేయడం వల్లే వర్షాలకు తడిసి మొలకెత్తుతుందని అందోళన వ్యక్తం చేస్తున్నారు రేగోడ్ ఐకెపి ద్వారా కొనుగోలు చేస్తున్నారు వరి ధాన్యం సేకరణలో జాప్యం చేయడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని అంటున్నారు చౌదర్పల్లి గ్రామంలో వడ్లు కొనుగోలు చేయక పోవడంతో గత వారం రోజుల కురుస్తున్న వర్షాలకు ధాన్యాన్ని కాపాడుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు మ్యాచరింగ్ రాలేదంటూ కొనుగోలు చేయడం లేదని వారం రోజుల్లో కురుస్తున్న వర్షాలతో ఎలా మ్యాచరింగ్ వస్తాదని అన్నారు వెంటనే కొనుగోలు చేయాలని ఆవేదన వస్తాదని అన్నారు వెంటనే కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.......

## శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన



ప్రజాపక్షం/నిజాంపేట: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున కెవికె కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నస్కల్ గ్రామ ఎఫ్‌పిఓ చైర్మన్ లక్ష్మా గౌడ్ అధ్యక్షతన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని రైతు వేదికలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటిఆర్ఆర్ శాస్త్రవేత్తలు చిన్న బాబు నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ, వరి పంటకు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ జాన్ దాస్ మాట్లాడుతూ వరిలో చేపట్టబోయే యాజమాన్య పద్ధతులపై రైతులకు తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశ రైతంగానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ అందిస్తున్న వివిధ స్కీములు పథకాల గురించి తెలియజేస్తూ, రైతు ఉత్పత్తి దారుల సంఘం నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏఇఒశ్రీలత, మాజీ ఎంపిపి సిద్ధరాములు, సిఇఒ. సురేష్, దుబాసి సంజీవ్, లింగం గౌడ్, డి లింగం, మెట్టు వెంకటేష్, రాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట గ్రామ శివారులో ఎన్ హెచ్ 765 రోడ్డులో వడ్లలోడుతో వెళ్తున్నటిఎస్ 05యుఇ4159 నెంబర్ గల లారీ బోల్తా పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. అదుపు తప్పడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లారీలో డ్రైవర్ కు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. శిర్ల వాగు వద్ద ఇరుకుగా ఉన్న బ్రిడ్జ్ వల్లే ప్రమాదం జరిగిందని ఈ బ్రిడ్జి నిర్మాణం విశాలంగా మరమ్మతులు చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు. గతంలో కూడా అనేక ప్రమాదాలు ఈ మూలమలుపు ఉండడంతో జరిగాయని, గత మూడు నెలల క్రితం ఈరోడ్డు పనులు చేస్తున్న కూలీలు కూడా ప్రమాదానికి గురై రెండు ప్రాణాలు పోవడం జరిగిందని ఇకనైనా ఈ కల్వర్టు బ్రిడ్జిని వెడల్పు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నరేందర్ కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నరేందర్,తండ్రి మంగ్య నాయక్, రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, గురువారం నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు అందెకొండల్ రెడ్డి,బాపురెడ్డి,మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్,సంగు స్వామి,మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి,వెంకటస్వామి,యూత్ అధ్యక్షుడు మావురం రాజు, నాయకులు రాములు గౌడ్, రెడ్డి రవీందర్,రాజు,యాదగిరి, లక్ష్మీ నర్సింలు,శివ,నగేష్,ఎల్లం యాదవ్,వై.స్వామి,మైసయ్య, లింగం,ఆంజనేయులు, తాడెమల్లేశం,రవి, తదితరులు పాల్గొన్నారు

## ఆర్‌డిఒకు విగ్రహ మహోత్సవ ఆహ్వానం



ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ మైపాల్ తహసిల్దార్ శ్రీనివాస్ లకు శివంపేట్ మండలం గూడూరు గ్రామంలో నిర్మిస్తున్నవిగ్రహ మహోత్సవ పత్రిక అందజేశారు. శ్రీ గురు పీఠంలోని శ్రీదత్తాత్రేయ మహోత్సవ స్వామి శ్రీ షిరిడి సాయి బాబా విగ్రహాల ప్రతిష్టాత్మ మహోత్సవం 2వ తేదిన నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు శివకుమార్ గౌడ్, పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల పరిధిలోని తోటపల్లి గ్రామ రాజీవ్ రహదారి స్టేజీ వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు తోటపల్లి గ్రామానికి చెందిన నల్ల గొండ ఎల్లయ్య ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.బుధవారం రాత్రి తన ఆటోలో గుండ్లపల్లి నుండి తోటపల్లి వస్తున్న క్రమంలో స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా సిద్ధిపేట నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు అతి వేగంగా ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే కరీంగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కొడుకు నల్లగొండ అన్వేష్ ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్రావు తెలిపారు.

# రైతుల కల సాకారం చేసాం...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రాఘవాపూర్ గ్రామ రైతుల కళ సాకారమైనదని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు నుండి బండలకుంటకు గ్రామ రైతులతో కలిసి పూజల హరికృష్ణ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని విడుదల చేయడంతో బండలకుంట నిండి రైతులు పంటలు బాగా పండించుకోవాలని తెలిపారు. గ్రామ రైతుల ఎన్నో ఏళ్ల కళ నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిపల్లి రాములు,అంజి రెడ్డి,పిట్ల వెంకట్,సంయిద్దీన్,రమేశ్,మహిపాల్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# విద్యుత్ పోల్ కూలి పాడి గేదె, దూడ మృతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని మంచుప్పుల గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు పోల్ కూలి పాడి గేదె దూడ మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం రోజు వారీగా బయటకు మేపేందుకు తీసుకెళ్లడంతో ఒకేసారి గాలిదుమా రం రావడంతో వర్ష ప్రభావంతో ప్రమాదవశాత్తు విద్యుత్ పోల్ విరిగిపడడంతో పాడిగేదె దూడ మృతిచెందినట్లు చెప్పారు. వాటి విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# తహసీల్దార్ నాగ భవానీకి శాలువాతో సత్కారం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తాసిహల్దార్ నిమ్మతోట నాగ భవాని కీ మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలు నాయక్ గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకులు చంటి స్వామి ఎండి రసూల్ రాసమల్ల యాకయ్య పేరాల సురేందర్ తంగెళపల్లి సునిల్ చాంద్ పాష నాగిల్లి వీరస్వామి తంగేళ్లపల్లి కృష్ణ తదితరులు పాల్గోన్నారు

# మాట తప్పని నైజం,మడమ తిప్పని పాదం హరీష్‌ది

## స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**మాట తప్పని నైజాం, మడమ తిప్పని పాదం హరిష్‌న్న దని స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాటల సీడి ఆవిష్కరణ గావించారు. వచ్చే నెల 03 తేదిన మాజీ మంత్రి వర్యులు తన్నీరు. హరీష్‌రావు జన్మదిన సందర్భంగా కోహీర్ పిఏసిఎస్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి ఆద్వర్యంలో రూపొందించిన పాటల సీడిని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతాప్రభాకర్ మాట్లాడుతూ మాట తప్పని నైజాం , మడమ తిప్పని వ్యక్తి హరీష్‌రావు అన్నారు. ఏ శాఖ ఇచ్చిన సమర్థవంతంగా తనదైన ముద్ర వేసుకుంటు రన్నారు. హరీష్‌రావు కళేశ్వరం ప్రాజెక్టు పనులు అప్పజెప్పితే శక్తి వంచన లేకుండా అప్పటి గవర్నర్ చేత కాళేశ్వర్ రావు అనే పేరు సంపాదించిన ఘనత హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. నాయకులకు గాని, ప్రజలకు గాని ఏలాంటి సమస్య ఉన్న నేను ఉన్న అంటూ భరోసా కల్పించి గుండెకు హత్తుకునే నాయకుడు హరీష్‌రావుఅన్నారు.జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ హరీష్ రావు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా గుండెలో నిలిచే నాయకుడు హరీష్‌రావు అన్నారు. పిలిస్తే పలికే నాయకుడు హరీష్‌రావు అన్నారు. హరీస్‌రావు అంటే కొండంత అండ హరీష్‌రావు పాటల సీడి ఆవిష్కరణ లో పాల్గొనడం ఆదృష్టంగా బావిస్తామన్నారు. పాటల సీడి ఆవిష్కరణకు కృషి చేసిన స్రవంతి అరవింద్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, టీఎన్‌జిఓస్ అద్యక్షులు రాజేందర్‌రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్, చింత గోపాల్, మందుల వరలక్ష్మి , ఆర్ వెంకటేశ్వర్లు ,నర్సింలు, మాజీ కౌన్సిలర్లు జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల పార్టీ అద్యక్షులు నారాయణవెంకటేశం, సంజీవరెడ్డి ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపల్‌బిజెపి నూతన కమిటీ ఏర్పాటు

## పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్



**ప్రజాపక్షం/గజ్వేల్:**భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ నూతన కమిటీని రాష్ట్ర శాఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ మేరకు గురువారం పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని, నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతీ కార్యకర్త, ప్రతీ పదాధికారి పని చేయాలని సూచించారు. పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, చిన్నోజి నీరజ, సంగెం కరుణాకర్ నియమితులయ్యారు. అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా నాయని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహ ముదిరాజ్, కార్యదర్శిలుగా కొన్నే రాజశేఖర్ రెడ్డి, తలారి రాజు ముదిరాజ్, చిక్కుడు ప్రసాద్, పంజాల శివకుమార్ గౌడ్, కోశాధికారిగా లింగంపల్లి హరికుమార్, కార్యవర్గ సభ్యులుగా కదుల్లా దేవేందర్, మార్కంట్టి పోచయ్య, సంగెపు పరుశరాములు, పుర నర్సింలు గౌడ్, నాగులపల్లి పవన్ కుమార్, దుద్దేడ గణేష్, మఠం ప్రమత్ నాథ్, గొల్లపల్లి కుమార్ లతో కమిటీ ఏర్పాటు అయిందని పట్టణ బిజెపి అధ్యక్షుడుదేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు.

# సన్న వడ్లకు బోనస్ ... రైతులకు వరం

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి:**సన్నవడ్లకు బోనస్ రైతులకు వరం అని జిల్లా కలెక్టర క్రాంతి వల్లూరు అన్నారు. గత ప్రభుత్వ కాలంలో సన్న వడ్లకు బోనస్ ఏమాత్రం ఇవ్వలేదని ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మాత్రం నన్న వడ్లకు బోనస్ రూపంలో 172 కోట్ల రూపాయలు వెచ్చించి రైతులకు భారీ ఊరట కలిగించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం తెలిపారు. జిల్లాలో రబి సీజన్ వడ్ల కొనుగోళ్ల వివరాలు గత మూడు సంవత్సరాలలో జరిగిన సేకరణలు ,చెల్లింపులు వివరాలు ప్రకటించారు. 202223 లో దాన్యం సేకరణ 78,824 660 మెట్రిక్ టన్నులు కాగా చెల్లింపులు రూ. 129 కోట్లు, లబ్దిదారులు 12,913 సన్నలకు బోనస్ జీరో, 202324 లో దాన్యం సేకరణ 1,00,542,720 మెట్రిక్ టన్నులు చెల్లింపులు రూ. 126 కోట్లు , లబ్దిదారులు 14,776 మంది రైతులు సన్నలకు బోనస్ జీరో, కాగా 202425 లో దాన్యం సేకరణ 1,21,472.080 మెట్రిక్ టన్నులు కాగా చెల్లింపులు రూ. 237కోట్లు లబ్దిదారులు 19,166 మంది రైతులు సన్నలకు అదనంగా బోనస్ రూ. 1.72 కోట్లు అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో గత సంవత్సరాలో పోలిస్తే అత్యధికంగా దాన్యం సేకరించడమే కాకుండా రైతులకు అధిక మొత్తంలో చెల్లింపులు జరగాయని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సన్నలకు బోనస్ చెల్లించడం జిల్లా చరిత్రలో ఒక ప్రదాన మైలు రాయిగా నిలుస్తుందన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం అని స్పష్టం చేస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ తుది చెల్లింపుల వేగవంతం మెట్రిక్ టన్నులు ప్రామాణిక సేకరణ వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం దృడంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

# అక్రమంగా ఒసి 3 మట్టి డంపింగ్



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని నగరంపల్లి శివారు రాజమ్మ కుంట పరిధిలో అక్రమంగా సింగరేణి ఓసి3 మట్టి డంపింగ్ ను భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండ సింగరేణి అధికారులు మట్టి పోసి రాజమ్మ కుంటను ధ్వంసం చేస్తున్నారని స్థానిక రైతులతో ఈఈ చర్చించారు. చెరువు కట్టను,మత్తడిని ధ్వంసం అయినట్లు గుర్తించారు. కుంట ధ్వంసంపై సింగరేణి అధికారులను వాకబు చేసే ప్రయత్నం చేశారు.సింగరేణి చర్యలతో 49 ఎకరాల ఆయకట్టును నిర్వీర్యం అయ్యిందన్నారు. నీటి వనరుల ధ్వంసంపై హైకోర్టు లో కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ వెంట గణపురం ఏఈలు సమ్మరావు, మహేందర్, నగరంపల్లి రైతులు ఉన్నారు.

# పాఠశాలలు తెరిచేనాటికి తరగతి గదులను శుభ్రంగా ఉంచాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు తిరిగి తెరుచుకునేతప్పటికి తరగతి గదులను శుభ్రంగా ఎటువంటి సమస్యలు లేకుండ చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గరువారం ఐడిఓసి ఎసిఎల్‌బి చాంబర్‌లో ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, జూనియర్ కళాశాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనిఫాం ఆలస్యం కాకుండ విద్యార్థులకు అందించేలా చూడాలన్నారు. ఆల్పహారం భోజనం, ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అందించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు తీసుకునేలా ప్రయత్నం చేస్తానన్నారు. పునఃప్రారంభం నాటికి ఎక్కడ విద్యుత్ ఇతర రిపేర్లు లేకుండ చూసుకోవాలని, అదనవంగా అవసరమైన వాటికి నివేదిక అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ రెసిడెన్సియల్ విద్యాలయాల్లో హార్వెస్టింగ్ పిట్, బోర్ వేల్, రిచార్జు రేయిన్ వాటర్ రీచార్జ్ లను ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ జైదేవ్, డిబిసిడిఓ నాగరాజమ్మ, డిఈఓ , ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీ విద్యాలయాలు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామాలయంలోమంత్రి కొండా సురేఖ దంపతుల వివాహ మహోత్సవం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మంత్రికొండా సురేఖ మురళీధర్ రావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శివనగర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం శ్రీరాం రాజేష్ పగడాల సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌చ రాజు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని కొండా దంపతుల పేర్ల పైన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసీసీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ కుమార్, పానాకాని సంతోష్ యాదవ్, బుక్కరాజు మాధవి, దేవర్ల జంపా, వడ్డేపల్లి సతీష్ కుమార్, బూర హరి, శ్రీలత, ప్రియదర్శిని, అపర్ణ, కూచన రజిత రాంప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిఒ ఎపిఎంలను నియమించాలి

**ప్రజాపక్షం/కొండపాక:** కుకునూరుపల్లి మండలం ఏర్పడి నెలలు గడుస్తున్న ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్, ఎస్‌ఈఆర్‌పి, ఐకెపి, ఆఫీసు ఏర్పాటు చేసి, ఎంపిఓ, ఏపిఎంలను నియమించాలని కుకునూరుపల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి సిద్దిపేట జిల్లా డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఆర్‌డిఓలకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా అనుముల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ కుకునూరుపల్లి మండలం ఏర్పడి నెలలు గడుస్తున్న , కుకునూరుపల్లి మండల కేంద్రంగా ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్, ఎస్‌ఈఆర్‌పి,ఐకెపి, ఆఫీస్ ఏర్పాటు చేస్తూ ఏపీవో, ఏపీఎంలను నియమించి కుకునూరుపల్లి మండల కేంద్రంగా పాలన జరిపించాలన్నారు.కుకునూరుపల్లి మండలంలోని గ్రామాలు కొండపాక, జగదేవ్‌పూర్, వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉన్నదని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా పాలన జరిపించాలన్నారు.

# రైతుల పంటలకు కనీస మద్దతు ధర పెంపుపై హర్షం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతులు పండించిన పంటల కనీస మద్దతు ధర పెంపుపై బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బుధవారం రాజీవ్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని దానిలో భాగంగానే రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరను వరికి రూ. 69, మక్కలకు 175, పత్తికి 589, కందులు 450, శనగ 480, నువ్వులు 579, మినుములు 450 ప్రతీ పంటకు మద్దతు ధర పెంచి ఉత్తర్వులు జారీ చేసిన మోదీకి దేశ రైతులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు రవి కుమార్, నాయకులు నిరంజన్ రెడ్డి, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, రామారావు, దేవరాజు, సోమేశ్వర్, వెంకన్న, రవికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# 'రజాకార్' సినిమాకు ఉత్తమ అవార్డు ఇవ్వడం సిగ్గుచేటు

ప్రజాపక్షం/దేవరుప్పుల:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపరుస్తూ రజాకార్ సినిమాకు ఉత్తమ అవార్డు ఇవ్వడం సిగ్గు చేటైన చర్యని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి సీపీఎం జనగా హైదరాబాద్ సౌత్ జిల్లాల కార్యకర్తలకు నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకా రెడ్డి వ్యవహరించగా ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ నాడుసాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సాగిందని భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా జమీందారి, వ్యవస్థ వ్యతిరేకంగా జాగిర్దారి వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి పంచాలి కూలి పెంచాలని నినాదంతో బాంచన్ కాల్మొక్త అనే బానిస బతుకులు పోవాలని సాగిన పోరాటాన్ని హిందువులకు ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం గ వక్రీకరిస్తూ తీసిన రజాకార్ సినిమాకి ఉత్తమ సినిమా అవార్డు రావడం సిగ్గుచేటు అని,అలాగే మూఢనమ్మకాలను అశ) య భావజాలాన్ని పెంపొందిస్తూ వచ్చిన కల్కి సినిమాకి కూడా ఉత్తమ సినిమా అవార్డు రావడం భారత సమాజాన్ని మూఢ విశ్వాసాలవైపు తీసుకెళ్లడమేనని,ఆనాడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నాయకత్వంలో 10 లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండా పార్టీకి దక్కిందని, ఆనాడు కాంగ్రెస్ పార్టీ పటేల్ సైన్యాలతో గ్రామాలపై పడి ప్రజలపై దాడి చేసి చంపించారని,నేడు అదే తీరుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మూడ విశ్వాసాలను పెంచే విధంగా తీసిన సినిమాలకు ఉత్తమ సినిమా అవార్డులు ఇవ్వడం అమరవీరులను అవమానపరచడమేనని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికి రైతాంగానికి రైతు భరోసా పూర్తిస్థాయిలో అందడం లేదని, వ్యవసాయ సీజన్ ప్రారంభమై ఉన్న రైతాంగానికి రుణాలు అందించడంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందుబాటులో ఉంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని, గత మూడు రోజుల కాలంగా సిపిఎం నాయకత్వ శిక్షణ తరగతుల్లో స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి కర్తవ్యాలను రూపకల్పన చేసుకున్నారని అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు , సింగారపు రమేష్, సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్ నమోదు చేస్తాం



ప్రజాపక్షం/ తొర్రూరు : రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే సంబంధిత వ్యక్తులపై పీడియాక్ట్ నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి డి.రాంనర్సయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం మన గ్రోమోర్, పద్మావతి ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ సీడ్ దుకాణాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మండల వ్యవసాయ అధికారి డి.రాంనర్సయ్య, తొర్రూరు ఎస్ఐ ఉపేందర్‌లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే సంబంధిత వ్యక్తులపై పీడియాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తనం అమ్మిన ప్రతీ రైతుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని, రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు తీసుకున్నప్పుడు బిల్ తప్పనిసరిగా తీసుకొని ఆ బిల్ పంట కాలం ముగిసే వరకు భద్రపర్చుకోవాలన్నారు. అనుమతి లేని వ్యక్తుల వద్ద విత్తనాలు తీసుకోవద్దన్నారు. గ్రామాల్లో ఎవరైనా ఇంటి వద్దకు వచ్చి గుడ్డ సంచుల్లో విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయవద్దని సూచించారు. స్టాక్ రిజిస్టర్ బిల్ పుస్తకాలు తప్పనిసరిగా నమోదు చేస్తూ రైతులకు గడువు ముగిసిన విత్తనాలు అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో సంబంధిత విత్తన షాపుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడం సంతోషంగా ఉంది

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి

ప్రజాపక్షం/గూడూరు:బడుగు బలహీన నిరుపేద వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ చేనేత కార్మికుల కోసం ఉద్యమాలు చేపట్టిన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం గౌరవించడం సంతోషంగా ఉందని వికలాంగుల హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు.గురువారం మహబూబాబాద్‌జిల్లా గూడూరు మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈసమావేశం మండల అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్ర తిరుపతి హాజరై మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఈ నెల 31 వ తేదీన రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకోని సొంత గడ్డ వరంగల్ కు వస్తున్నారని వారు తెలిపారు ఆరోజు మందకృష్ణ మాదిగకు ఘనంగా సన్మానం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసన్మానంలో ఉమ్మడి జిల్లాల వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొంటారని వివిధ గ్రామాల్లో ఉన్న వికలాంగులు ఎమ్మార్పీఎస్ విహెచ్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మందకృష్ణ సన్మాన సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులుముక్తేశ్వర్ జావిద్ పాష బోద్దుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి అండగా నిలిచిన కేంద్ర ప్రభుత్వం



ప్రజాపక్షం/గణపురం:ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించడం పట్ల గణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇప్పటికే రైతులకు అండగా నిలిచిందని మరోసారి రైతుల కష్టాలను గుర్తిస్తూ 14 రకాల పంటలకు 2025, 26 వరకు మద్దతు ధర ప్రకటించారని అన్నారు. ప్రస్తుతం వరి పంటకు క్వింటాల్ కు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 ఉండగా కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ.69 మద్దతు ధర ప్రకటించడంతో రూ.2389 పెంచారని నవీన్ రావు అన్నారు.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి అండగా నిలిచిందని ప్రస్తుతం మద్దతు ధర ప్రకటించడం వారికి ఎంతో ఉపయోగపడుతుందని నవీన్ రావ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను మంజూరు చేయడం హర్షణీయం

ప్రజాపక్షం/ తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గంలో ఏర్పా టు చేస్తుందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిలు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మం జూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యనందించడమే లక్ష్యం

ప్రజాపక్షం/మహాదేవపూర్:క్రమశిక్షణతో కూడిన విద్యనందించడమే లక్ష్యమని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది గ్రీన్‌ఫుడ్ పాఠశాల అని కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో గ్రీన్‌ఫుడ్ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించడం పై ఆనందం వ్యక్తం చేసారు.గురువారం ఆయన ప్రజాపక్షంతో మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలో గ్రీన్ ఫుడ్ విద్యాసంస్థను స్థాపించి క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలతో విజయవంతంగా ముందుకెళ్తున్నామని అన్నారు.ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలతో గ్రీన్‌ఫుడ్ పాఠశాల మండలంలోనే ఉత్తమ పాఠశాలగా నిలిచిందని అన్నారు.చేర్పించడం మీ వంతు,నేర్పించడం మా వంతు అనే నినాదంతో నూతన ఒరవడిని సృష్టిస్తూ రాబోవు కాలంలో పట్టణాలకు ధీటుగా విద్యార్థుల క్రమశిక్షణ మంచి భవిష్యత్తుకు పునాదులు వేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.ఈ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణ గల ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో గ్రీన్‌ఫుడ్ పాఠశాల స్థాపించామనిఆదిశగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా పట్టణాలకు ధీటుగా డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రీన్ ఫుడ్ పాఠశాలలో చదువుతున్న ఎందరోవిద్యార్థులు నవోదయ లాంటి పోటీ పరీక్షలలో నెగ్గి సీట్లు సాధించారని దీంతో పాటు డాక్టర్లు,ఇంజనీర్లుగా ఉన్నత విద్యనభ్యసించి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని అన్నారు.ఉన్నత ప్రమాణాలతో విద్యనందించడానికి సిద్ధంగా ఉన్నామని దూర ప్రాంతాల విద్యార్థులకు బస్సు సౌకర్యంతోపాటుహాస్టల్‌వసతికూడా ఉందని పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు గ్రీన్‌ఫుడ్ పాఠశాలలో చేర్పించి క్రమశిక్షణతో కూడి నవిద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మంజూరీ పత్రాలు అందజేత

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించనున్నట్లు ఎంపిడిఒ వీరేశం తెలిపారు. మండలంలోని 24 గ్రామ పంచాయితీలకు 338 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసిడింగ్లు సిద్ధంచేసినట్లు పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం ముల్కనూర్‌లోని శ్రీగార్డెన్స్‌లో ప్రొసిడింగ్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తారన్నారు. ఇప్పటికే భీమదేవరపల్లి మండల కేంద్రం పైలెట్ గ్రామంగా ఎంపిక చేయగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసామని నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా మంజూరీ పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

## రైతుల ధాన్యం కొనుగోలులో తప్పదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకుడు

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవిపేట గ్రామంలో రైతుల వరిధాన్యం కొనుగోలులో బిఆర్ఎస్ నాయకుడు తప్పదోవ పట్టిస్తున్నాడని, లక్ష్మీ దేవిపేట శ్రీ సాయి గ్రామైక్య మహిళా సంఘాలు ఐకెపి సెంటర్ నిర్వహిస్తున్న మహిళలు అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవి పేట గ్రామంలో ఐకెపి సెంటర్‌లో మహిళా సంఘం నాయకులు మాట్లాడుతూ రైతుల వరిధాన్యం కొనుగోలులో తప్పుడు ఆరోపణలు చేసిన ముడిగె రాజు కుమార్ రైతుల వద్దకు వచ్చి నిజ నిర్ధారణ చేయాలని అన్నారు. రాజ్ కుమార్ మంగళవారం ఐకెపి సెంటర్‌కు వచ్చి వడ్లు తీసుకోవాలని ఆరోపించారని అన్నారు. మా సంఘం నుండి బార్దాన్ బస్తాలు ఇవ్వలేదని, మాకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. లారీ లోడ్ అయిన తర్వాత నా వడ్లు తీసుకోవాలని ఆరోపించారని పేర్కొన్నారు. ఐకెపి సెంటర్ నుండి అతని వడ్లు హమాలీతో కాంటా కూడా పెట్టలేదని అన్నారు. తప్పుడు ఆరోపణ చేస్తూ ప్రకటన చేశాడని పేర్కొన్నారు. రైతులకు, పార్టీలకు ఏ సంబంధం పార్టీలకు అతీతంగా ఐకెపి సెంటర్ పనిచేస్తున్నామని అన్నారు. ఒక వైపు వర్షంతో రైతులు నష్టపోతున్నారని, రైతులు స్వయంగా మిల్లర్లతో మాట్లాడించి సెంటర్ నుండి వడ్లను పంపిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కారుపోతుల వకులాదేవి, కార్యదర్శి తండ శారద, బుక్ కీపర్ గుండ్ల రమేష్, రైతుల చక్రపాణి, హట్కర్ దేవేందర్, చెవుల ఓదెలు, మూడెం సాంబయ్య, తోట సాంబయ్య, తదితరులు ఉన్నారు.

## కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వాహనాల ద్వారా తరలిస్తున్నాం

తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్

ప్రజాపక్షం/తొర్రూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న చోటుకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తొర్రూరు తహశీల్దార్ జి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా పాల కేంద్రం దగ్గర ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వాహనాల కొరత ఉండటంతో పాలకేంద్రం వద్ద తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు తరలించి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని చెప్పారు. గురువారం మండలంలోని వీకటాయపాలెం, వెలికట్ట, చెర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపాలగిరి, నాంచారిమడూరు, హరిపిరాల గ్రామాలకు 15లారీలు, రెండు డీసీఎంలను తరలించి కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. పాల కేంద్రం దగ్గర ఆర్ఐ సిబ్బందితో తిష్ట వేసి ఖాళీగా వస్తున్న లారీలు డీసీఎంలను కొనుగోలు కేంద్రాలకు తరలించామని, సహకరించిన డీసీఎం లారీ డ్రైవర్లు, ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ కొనుగోలు కేంద్రాల్లోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే వాహనాలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆర్ఐ బషీర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, ఆర్ఓట సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి లో పొంగిన వాగు

ప్రజాపక్షం/రేగోడ్:మండలంతో పాటు అయా గ్రామాల్లో గురువారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది మర్పల్లి లో వాగు ఉధృతతో సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు వాగు నీటి ప్రభావం తగ్గక తిరిగి ఇంటికి వెళ్లారు వరుసగా కురుస్తున్న వరాలతో వ్యవసాయ సాగుకు రైతుల సిద్ధం చేసుకుంటున్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారులకు షాకింగ్ న్యూస్..

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిః** రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బోగస్ కార్డులు అనర్హులపై ఫోకస్ పెట్టింది. జిల్లా అధికారులు రేషన్ డీలర్ల వారీగా జాబితాలో అనర్హుల వారి పేర్లు తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండటంతో కొంతమంది లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లడానికి ఇష్టపడేవారు కాదు. ప్రతి పథకానికి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటుడటంతో తమ పేరుపై కార్డు ఉంటే చాలని భావించారు ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నా కొందరు తీసుకెళ్లడం లేదని ఆర్మార్ గుర్తించింది. గత ఆరు నెలలుగా రేషన బియ్యం తీసుకొని వారి జాబితా తయారు చేయాలని ఆదేశించడంతో జిల్లా రెవెన్యూ పౌర సరఫరాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పెళ్లిచేసుకొని వెళ్లిన వారు, మరణించిన వారు స్థానికంగా లేని వారిని గుర్తించి ఏరివేత చేపడుతున్నారు. వచ్చే నెలలో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని ఆదేశించడంలో బియ్యం పక్కదారి పట్టకూడదనే ఉద్దేశ్యంతో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. లబ్ధిదారులు రేషన్ కార్డులో ఉన్న చిరునామాలో ఉంటున్నారా,ఎవరైన మృతి చెందారా వలస వెళ్లారా అంటూ ఆరా తీస్తున్నారు మరికొందరికి రెండు చోట్ల పేర్లు ఉండటంతో అలాంటి వారి పేర్లు ఒకచోట తొలగిస్తున్నారు. వాటిని పరిగణలోకి తీసుకొని జూన్‌లో మూడు మాసాలకు సరపడా కోటాను విడుదల చేయనున్నారు.

## నేడు మంత్రి శ్రీధర్‌బాబు పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** నేడు ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలుఘనంగా నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ సెల్ మహిళా నాయకురాలు, బిసి సెల్, ఎస్సీ సెల్ ,మైనార్టీ సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, దుద్దిల్ల శ్రీధర్ బాబు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవడానికి పదిర గ్రామంలో ఎల్లారెడ్డిపేట ఎమ్పీడీవో గుండోజు సత్యం భూమి పూజ చేసి ప్రారంభించారు. గురువారం ఆయన కార్యదర్శి బండారి సారిక అద్వర్యంలో ముగ్గు పోయగా లబ్దిదారు కొబ్బరికాయ కొట్టారు. ముగ్గురు లబ్దిదారులు కొలనూరి కవిత, ఎదునూరి బాలరాజు, ఎదురుగట్ల లక్ష్మి లకు చెందిన ఇం దిరమ్మ ఇంటినిర్మాణానికి భూమి పూజ జరిపారు.ఇళ్ళు త్వరితగతిన నిర్మించుకొన్న వారికి విడతల వారిగా లబ్దిదారుల అకౌంట్లలో జమ అవుతాయ న్నారు. కార్యక్రమంలో ఏపీవో కొమురయ్య, అసిస్టెంట్ రాజు,హౌసింగ్ ఏఈ చైతన్య రెడ్డి, మండల నాయకులు వెంకటేష్‌మూర్తి, గొల్లపల్లి శ్రీకాంత్, గ్రామ శాఖ అద్యక్షులు చెరుకు ఎల్లయ్య, లక్మ్మారెడ్డి, పద్మారెడ్డి, కంచర్లరాజు, మాజి ఎంపీటీసీ నాగరాజు ఉన్నారు.

## శ్రీరాజరాజేశ్వర ఆలయ మూసివేతపై ప్రచారం నమ్మొద్దు

### ఆలయ ఇఒ వినోద్‌కుమార్

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఈవో వినోద్ గురువారం మీడియాకి తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని ఆలయ ఈవో వినోద్ కోరారు. వేములవాడ రాజన్న ఆలయం గురించి ఎలాంటి సమాచారం అయినా అఫీషియల్ గా దేవాదాయ శాఖ నుంచి కానీ ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని భక్తులు విశ్వసించాలని,ఎవరు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దని అన్నారు.

## చదువుతో పాటు ఆత్మస్థైర్యం ఉండాలి




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ బాలికల గురుకుల పాఠశాలలో జరిగినటువంటి మానవ అక్రమ రవాణాఉపాధ్యాయినులకు అవగాహన కార్యక్రమం ముగి ంపు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలల సంరక్షణ కమిటీ సభ్యులు సైమన్,సెక్టోరల్ అధికారులు సలోమీ కరుణ,ప్రవీణ్ కుమార్,స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డానియల్ హాజర్ కావడం జరిగింది.కోర్స్ డైరెక్టర్ గా ఏ రమాదేవి,రిసోర్స్ పర్సన్లుగా ప్రజ్వల సంస్థ సభ్యులు సిరాజ్,అనిల్ వ్యవహరించారు.రెండు రోజుల శిక్షణలో ప్రజ్వల సంస్థ సునీత కృష్ణ ఆధ్వర్యంలో 1996 లో స్థాపించబడి,సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళ్లు,జరుగుతున్న విపత్కర సంఘటనలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.కేజీబీవీ వసతి గృహాల్లో, గురుకులాల్లో చదువుతున్నటువంటి వేల మంది విద్యార్థినులకు,బాలికలకు లైంగిక వేధింపుల పైన బాలికలకు సంబంధించినటువంటి అక్రమ రవాణా,పోక్సో చట్టం,జె.జె.చట్టం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పైన అవగాహన కల్పించడం కోసం 42 మంది మహ ళా ఉపాధ్యాయులను వీడియోల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది.అలాగే వారికి ప్రత్యేక మాడ్యూల్ కూడా ఇవ్వడం జరిగింది.ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు అనంతరం వారు నేర్చుకున్న అంశాల ద్వారా,విద్యార్థుల్లోపల చైతన్యాన్ని నింపి,వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి,తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాడానికి ప్రయత్నం చేయాలని వక్తలు తెలిపారు. మహిళ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.


## నేటి పోషకుల సమావేశానికి తరలిరండి

### జిల్లా ఇన్‌చార్జి డిఇఒ ముడారపు పరమేశ్వర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మే 30 శుక్రవారం రోజున ఉదయం పోషకుల సమావేశాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి ముడారపు పరమేశ్వర్ కోరారు.ఈ సమావేశానిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులందరినీ ఆహ్వానించాలని సూచించారు.వారితో పాటు గ్రామపంచాయతీ,మున్సిపల్ వార్డులలోని యువతీ యువకులను,స్థానిక ప్రజాప్రతినిధులను,నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని కోరారు.ఈ సమావేశంలో బడి బాట కార్యక్రమం,పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదల తదితర అంశాలపై చర్చించి తీసుకోవాల్సిన చర్యల కోరకు కార్యచరణ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశానికి పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ కూడా తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. విజయవంతం చేయాలన్నారు.

## రోళ్లు పగలని రోహిణీకార్తె..!

### నైరుతి పవనాల రాకతో భిన్నవాతావరణం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రోహిణి కార్తె వచ్చిందంటే రోకలిబండలు పగులుతాయని పెద్దల సామెత ఉంది. ఇదేనెల 25 తేదిన రోహిణి ఎండలు ప్రారంభం కానుండగా ఎండల తీవ్రత అంతగా లేదు.వాతావరణం పూర్తిగా భిన్నంగా తయారైంది.అకాల వర్షాలు అల్పపీడనం కారణంతో రోహిణిలో ఎండలు కొట్టకపోవడం,దీనికి తోడు నైరుతిపవనాలు రాకతో జిల్లా వాప్తంగా పూర్తిగా వాతవరణం చల్లబడింది.రోహిణి కార్తెలో గత నాలుగైదు రోజుల నుండి అకాల వర్షాలు పడ్డాయి.వాతావరణంలో చాల మార్పులు సంభవిస్తున్నాయి.అప్పుడే ఉక్కపోత,అప్పుడే వర్షాలు పడటంతో మిశ్రమంగా వాడివేడిగా ఉంటుంది. వర్షాలు కురవడంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అక్కడక్కడ మొలకలు వస్తున్నాయి.మరి కొంతమంది ఖరీఫ్ పంట సాగుకు విత్తనాలు నాటాలని రైతులు ఉవ్విళ్ళూరుతున్నారు.చివరికి రైతులకు మేలు చేస్తుందో లేదో చూడాలి మరి..

## కరెంట్ షాక్ తో మేక మృతి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన పిట్టల ధర్మయ్య మేక కరెంట్ షాక్ తో మృతి చెందినది.బాధితుడు తెలిపిన వరాల ప్రకారం గురువారం తన మేకలను మేపడానికి తీసుకు వెళుతుండగా ఓ మేక రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు తాకడంతో కరెంట్ షాక్ తగలడంతో మేక అక్కడికక్కడే ప్రాణాలు వదిలినట్టు బాధితుడు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపాడు.మృతి చెందిన మేకకు రెండు చిన్న పిల్లలు ఉన్నాయని మేక విలువ సుమారు రూ.18 వేల వరకు ఉంటుందని తెలిపాడు .ఇండ్లకు అతి సమీపంలోని రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎత్తు మీద లేకపోవడంతో పాటు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ లేకపోవడంతోనే తన మేక మృత్యువాత పడ్డది అన్నారు.విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు పిట్టల ధర్మయ్య కోరుతున్నారు.

## శ్రీ మత్స్య గిరీంద్ర దేవస్థాన భూమి కౌలు వేలం

**ప్రజాపక్షం/శంకరపట్నంః** మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో గల శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంకు సంబంధించిన భూమి కౌలు గురువారం నిర్వహించారు. ఈ సంధర్బంగా శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి ఆలయ భూమి 407 సర్వే నెంబర్‌లోని 0.38 గుంటల భూమికి వేలం నిర్వహించారు. కొత్తగట్టుకు చెందిన సర్వ తిరుపతి రూ.36000 పాట పాడి టెండర్ దక్కించుకున్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు బి.సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి కె.సుధాకర్, అర్చకులు శేషం మురళీధర్ ఆచార్యులు, మాధవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలో కోరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏసీ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్, వీడియో ఎడిటర్స్ వంటి విధులు చేయువారు. ఈశ్రం. పోర్టల్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి డి. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో కార్మిక ఉపాధి మంత్రిత్వ శక్తి ఆయోజన ఫ్లిప్ కార్డ్,జోమోటో,స్విగ్గి వంటి సంస్థలలో పనిచేసే వారిని (జిఐజి) గీగు కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/సారంగపూర్ః**జగిత్యాలజిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల లక్ష్మీ దేవిపల్లి గ్రామాల్లోని గురువారం ఉపాధి హామీ పనులను మండల కో ఆర్టినేటర్ , జిల్లా విజిలెన్స్ అధికారి దేవేంధర్ రెడ్డి పరిశీలించారు. కూలీలకు 307 రూపాయల పడే విధంగా పని చేయాలని , ఉపాధి మామీ సిబ్బందికి అగ్రి అలైడ్ వర్క్ మరియు వ్యక్తిగత పనుల ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీలత, టిఏ స్వప్న, పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు